ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 13-05-2026 సంపుటి : 1 సంచిక :322 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## దేశానికి విషయుగంలా మారింది

## ప్రధాని 'అమృత్ కాలం'..



పేపర్ లీక్ వ్యవహారం.. నీట్ పరీక్ష రద్దు
నీట్ వ్యవస్థే ఓ పెద్ద స్కామ్: స్టాలిన్
నీట్- యూజీ పేపర్ లీక్ వ్యవహారం తీవ్ర దుమారం రేపడంతో ఈ నెల 3న జరిగిన పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.
"నీట్ పరీక్ష రద్దయింది. దేశ వ్యాప్తంగా 22లక్షల మందికి పైగా విద్యార్థుల కఠోర శ్రమ, ఛిన్నాభిన్నమయ్యాయి.

## ఉపగ్రహ ప్రయోగాల్లో రికార్డు: ప్రపంచమంతా ఒకవైపు.. మస్క్ ఒకవైపు!

ఈ భూమిపై మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ పని చేస్తోంది. అంతరిక్షయాన చరిత్రలో ఈ సంస్థ త్వరలో ఓ అద్భుతమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమైంది. 1957లో అంతరిక్ష యుగం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం ప్రపంచ దేశాలు, సంస్థలు అన్నీ కలిపి 15,062 ఉపగ్రహాల ను కక్ష్యలోకి ప్రయోగించగా..



## రండి.. పరిశ్రమలు పెట్టండి

ఒక్కో పారిశ్రామికవేత్త ఏపీలో ఒక్కటైనా ఏర్పాటుచేయాలి
సీఐఐ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి
ప్రధానిగా మోదీ ఉండటం మన అదృష్టం




ఏఐ గవర్నెన్స్, డిజిటల్ లీడర్‌షిప్ తదితర అంశాల్లో భారత పారిశ్రామికవేత్తలకు సహకారం అందించేందుకు సీఐఐ-నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ మధ్య అవగాహన ఒప్పందాలను సీఎం చంద్రబాబు సమక్షంలో మార్చుకుంటున్న సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, ఎన్‌యూఎస్ సీఈవో ఖూంగ్‌చాన్‌మెంగ్. చిత్రంలో సీఐఐ ప్రెసిడెంట్ రాజీవ్‌మెమానీ, వైస్ ప్రెసిడెంట్ సుచిత్ర ఎల్ల, భారత్‌లో సింగపూర్ హైకమిషనర్ సైమన్‌వాంగ్

## స్పీకర్ పోస్ట్‌పై విజయ్ స్టోరీ: అసెంబ్లీలో తొలి ప్రసంగమే వైరల్



## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ త్వరలోనే జీఏడీకి అప్పగిస్తాం



గ్రూప్-1, గ్రూప్-2 అధికారుల టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయని చెప్పారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులపై పక్క రాష్ట్రాల్లో కూడా చర్చించుకుంటున్నారన్నారు. 34,525 ఎకరాలకు సంబంధించి ప్లాట్లు రైతులకు ఇచ్చామని, 674 మంది రైతులకు మాత్రమే న్యాయపరమైన చిక్కుల వల్ల ప్లాట్ల పంపిణీ ఆగిపోయిందన్నారు.

## రైతులు పీఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు



## ప్రతి నియోజకవర్గంలో 25కిపైగా ఆలయాల నిర్మాణం

**రూ.832 కోట్లతో ఆలయాల అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు.**



కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద రాష్ట్రంలో 706 ఆలయాలు మంజూరైనట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. తితిదే సహకారంతో ప్రతి నియోజకవర్గంలో 25 - 35 ఆలయాలు నిర్మించనున్నట్లు తెలిపారు. నివేదికలు అందిన వెంటనే జిల్లాల్లోని మరిన్ని ఆలయాలకు నిధులు కేటాయిస్తామని చెప్పారు.ధూపదీప నైవేద్య పథకం కింద 6,170 ఆలయాలకి నెలకు రూ.10 వేల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నామని వివరించారు. అర్చకుల బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా రూ.74.04 కోట్ల నిధులు జమ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 679 భజన మందిరాల నిర్మాణానికి రూ.113.25 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

## నీట్ రద్దు.. విద్యార్థులకు శాపంగా ఎన్టీఏ వైఫల్యం

ప్రశ్నాపత్రం లీక్‌తో నీట్ పరీక్ష రద్దు కావడం కేంద్రానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఏ వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు.



## ఏపీ పంచాయతీరాజ్ శాఖకు మరోసారి జాతీయ అవార్డులు




ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మరోసారి జాతీయ అవార్డులు దక్కాయి.



## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**"గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి.**

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

# విద్యార్థులకు రెమెడీయల్ క్లాసుల ద్వారా ప్రత్యేక బోధన

**– ఏలూరులో ఇంటర్, ఎస్సెస్సీ రెమెడీయల్ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**– రెమెడీయల్ తరగతులకు హాజరుకాని విద్యార్థులకు ఫోన్ చేసి వారి తల్లితండ్రులతో మాట్లాడిన కలెక్టర్**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లాలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఫెయిల్ ఐన విద్యార్థులకు ప్రత్యేకంగా రెమెడీయల్ తరగతులు నిర్వహించి ఉతీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కొత్తదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోను, 12 పంపుల సెంటర్ వద్ద గల గాంధీనగర్ నగరపాలక సంస్థ హై స్కూల్ లో నిర్వహిస్తున్న రెమెడీయల్ తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతులకు హాజరుకాని విద్యార్థులకు ఫోన్ చేసి వారి తల్లితండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. రెమెడీయల్ తరగతులకు విద్యార్థులు రాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్, ఎస్సెస్సీ లో ఫెయిల్ ఐన విద్యార్థులకు ప్రత్యేకంగా రెమెడీయల్ నిర్వహించి వారిని సప్లిమెంటరీ పరీక్షలలో ఉతీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేస్తున్నారని, తమ పిల్లలను రెమెడీయల్ క్లాసులకు తప్పనిసరిగా పంపించాలని తల్లితండ్రులను కలెక్టర్ ఫోన్ ద్వారా కోరారు. విద్యార్థులకు బోదిస్తున్న టెక్ట్స్ బుక్స్ పరిశీలించి, ఉపాధ్యాయులను బోధన తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 3488 మంది, రెండవ సంవత్సరం పరీక్షలలో 2768 మంది మొత్తం 6256 మంది ఫెయిల్ అయ్యారని, అదేవిధంగా 10వ తరగతిలో 3654 మంది ఫెయిల్ అయ్యారన్నారు. ఏ ఏ సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యారో తెలుసుకుని, వారికి ఆ సబ్జెక్టులను పూర్తిగా అర్థమయ్యేలా రెమెడీయల్ తరగతులలో బోధన చేయాలన్నారు. ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుండి, 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభమవుతాయన్నారు. రెమెడీయల్ తరగతులకు విద్యార్థులు అందరూ హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, హాజరుకాని విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు ఫోన్ చేసి తప్పనిసరిగా తరగతులకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ శాఖ ఆర్ఐఓ యోహాన్, ఒకేషనల్ విద్యా శాఖాధికారి టి. శేఖర్ బాబు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

# మెరుగైన శానిటేషన్ పనులు

**– ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఆరోగ్యకర వాతావరణానికి మెరుగైన బాటలు వేసేందుకు బృహత్ ప్రణాళికలతో ముందుకువెళు_న్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే రానున్న వర్షాకాలంలో ఎన్నిదుక్కుల వర్షం కురిసినా ఎవరి ఇంటివద్దా చుక్క నీరు నిల్వకుండా శానిటేషన్ పనులను మెరుగ్గా, చురుగ్గా నిర్వహింపచేస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు దశలవారీగా పరిష్కారాలు చూపుతూ వస్తోన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,తాజాగా మరో బృహత్ ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. గత డిఆర్‌సి సమావేశంలో చేసిన తీర్మానం ప్రకారం శానిటేషన్ పనుల మెరుగునకు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా ఏలూరు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో రోజుకొక డివిజన్ చొప్పున 50రోజులు పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 19వ డివిజన్ హనుమాన్ నగర్, ఎన్టీఆర్ కాలనీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఆ పనులను ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా పర్యవేక్షించారు. ఈ శానిటేషన్ డ్రైవ్ మొత్తం మూడు భాగాలుగా అమలు చేస్తున్నారు. అందులో మొదటిది చిన్నచిన్న డ్రైన్‌లలో పూడిక తీయడం, రెండోదీ నివాసిత ప్రాంతాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, తుప్పలను యంత్రాల సాయంతో తొలగించడం, మూడోదీ ఇళ్ళలోని సెప్టిక్ ట్యాంకులకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన డెలివరీ పైపులకు మస్కిటో నెట్‌లను అమర్చడం వంటి విధానాలను ఎంతో ప్రయోగాత్మకంగా చేపట్టారు. దీనిద్వారా రానున్న రాజుల్లో వర్షాలు అధికంగా కురిసినా నీరు నిలిచే అస్కారం లేకపోవడంతో పాటూ దోమలు పెరిగే అవకాశం లేదనే చెప్పాలి. ఈ పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి అధికారులను అడిగి పలు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజాహితమే ధ్యేయంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజలంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. ప్రధానంగా ప్రతి డివిజన్‌లో డ్రైన్‌ల పూడిక తీత సమయంలో డ్రైన్‌లపై స్థానికులు ఏర్పాటు చేసుకున్న రాళ్ళను తొలగించాల్సి ఉంటుందన్నారు. అప్పుడే డ్రైన్‌ల పూడిక తీత సవ్యంగా సాగుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా అధికారులకు, సిబ్బందికి



సహకరించాలని సూచించిన ఎమ్మెల్యే, దీంట్లో ఎవరైనా ఇబ్బందులెదుర్కొంటే నేరుగా తన కార్యాలయంలో సంప్రదించవచ్చునని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కమిషనర్ ఏ.భాను ప్రతాప్, కో– ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, ఎంహెచ్ఓ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ ఎర్రంశెట్టి నాగబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ పైడి పార్వతి, జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాంద్రంకి భాస్కరరావు, దావులూరి రాంబాబు, నక్క అప్పారావు, గండికోట గోవిందు బొడ్డేపల్లి నాగరాజు, దుర్గాసి లక్ష్మణరావు, సొంగ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**– కుక్కునూరు మండలంలోని పలు గ్రామాల్లో పూజలు**
**– మండలకేంద్రంలో భారీ బైక్ ర్యాలీ**
**– అధిక సంఖ్యలో పాల్గొన్న హిందూ బంధువులు...**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కుక్కునూరు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా కుక్కునూరు మండలంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయాల్లో భక్తులు అందరూ అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం కుక్కునూరు మండలంలో కుక్కునూరు గ్రామంలో గల అతి పురాతన రామాలయం నుండి కిష్టారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం వరకు సుమారు



మూడు కిలోమీటర్ల మేర వందలాది బైకులపై భక్తులు ర్యాలీ నిర్వహించారు. కుకునూరు మండలంలోని అన్ని రామాలయాలన్నీ జైశ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో మారుమోగింది. భారీగా డీజెలు, బజరంగ్ పాటలతో హనుమాన్ భక్తులు ఓలలాడారు. ఈ సందర్భంగా టిడిపి,జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, యుగంధర్, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు మాట్లాడుతూ ధైర్యానికి, విజయానికి, రామభక్తికి హనుమజ్జయంతి ప్రతీక అని కొనియాడారు. ఈ వేడుకల్లో నాయకులు మాజీ ఎంపిపి మాచర్ల గంగరాజు,మనోజ్ కుమార్,పులి శ్రీనివాసరావు, మణికంఠ, నరేంద్ర రాజు, బాలాజీ, ప్రసాద్,ములిశెట్టి నరేష్ , వీరబాబు, హిందూ ధార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పులిహోర వితరణ చేయడం జరిగింది. హిందూ ధార్మిక సంఘాల వారు అన్ని ద్విచక్ర వాహనాలకు జెండాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# నీట్ లీకేజీపై పీడీఎస్‌యూ ఆగ్రహం

**– విద్యా మాఫియాపై ఉక్కుపాదం**
**మోపాలి : ఎస్. జాకీర్**

శ్రీకాళహస్తి , మే 12, గాయత్రి వార్తలు :

రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన దేశ యువత భవిష్యత్తుపై జరిగిన దాడి అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. జాకీర్ మండిపడ్డారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి, విద్యా మాఫియాకు అండగా ఉన్న వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సంవత్సరాల తరబడి కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరు డబ్బు కోసం ప్రశ్నాపత్రాలను లీక్ చేసి విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం లీకేజీ ఘటన కాదని, నిజాయితీగా చదివే విద్యార్థుల ఆశలు, కలలను చంపే చర్య అని అన్నారు.జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా జరుగుతున్న లీకేజీలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నాయని విమర్శించారు. పరీక్షల భద్రతను కాపాడలేని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు ఎలా హామీ ఇస్తుందని ప్రశ్నించారు.ఈ ఘటనలో ప్రమేయం ఉన్న అధికారులు, మధ్యవర్తులు, మాఫియా గ్యాంగులు, రాజకీయ సంబంధాలు ఉన్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి దేశద్రోహం, క్రిమినల్ కుట్ర కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దోషుల ఆస్తులను స్వాధీనం చేసుకొని, జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు విధించాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, పారదర్శకతతో పాటు అత్యాధునిక సాంకేతిక భద్రతతో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కాపాడే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.



# వైద్య విద్యార్థి శశిధర్ రెడ్డి మృతిపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంతాపం

శ్రీకాళహస్తి, మే 12, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన వైద్య విద్యార్థి శశిధర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం తీవ్ర విషాదకరమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకుడు, భవిష్యత్తులో మరెందరికో ప్రాణాలు కాపాడాల్సిన కాబోయే వైద్యుడు అర్ధాంతరంగా మృతి చెందడం నియోజకవర్గానికి తీరని లోటని అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెండేళ్ల క్రితం భర్తను కోల్పోయిన తల్లి, ఇప్పుడు చేతికొచ్చిన కొడుకును కూడా కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి ప్రభుత్వం మరియు తాను వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్

తొట్టంబేడు, మే 12, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో తొట్టంబేడు మండలంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మండలంలోని లక్ష్మీపురం ఆవాస ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి పిల్లల వివరాలను సేకరించారు.బడి బయట ఉన్న దివ్యాంగ పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాలలో చేర్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను పరిశీలించారు. భవిత కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సహాయ సహకారాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల సహిత విద్య ఉపాధ్యాయుడు చైతన్య పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధే మా లక్ష్యం : మన్నెంపల్లి శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మే 12, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్



బీసీల అభివృద్ధికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నెంపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన బీసీ సమ్మేళన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ బీసీల అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు. బీసీలను ఆర్థికంగా, రాజకీయపరంగా చైతన్యవంతులను చేసే దిశగా రానున్న రోజుల్లో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, వెంకట్ స్వామి యాదవ్, తన్నీరు బ్రహ్మయ్య, నెల్లూరు గాంధీ, బాలకృష్ణ గౌడ్, వెంకటస్వామి యాదవ్, వెంకట ముని తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకుడు చిన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మే12,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



నియోజకవర్గంలోని రేణిగుంట మండలం ఆర్. మల్లవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు శ్రీ చిన్నారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించారు. పార్టీ బలోపేతం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం చిన్నారెడ్డి గారు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.వారికి అవసరమైన మెరుగైన వైద్య సహాయం అందించేందుకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి అండగా నిలవడం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఫార్మర్ అడ్వైజర్ యాప్ లో లాగిన్ అవండి

**– జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖకు సంబంధించి వ్యవసాయ అధికారులకు ఫార్మర్ అడ్వైజర్ యాప్ ఏపీ ఏఐఎంఎస్ 2.0 ను రైతు సేవ కేంద్రం ఇన్చార్జి లందరూ ప్రతిరోజు లాగిన్ అవ్వాలని, ప్రతిరోజు ఆర్ఎస్కే ఇంచార్జ్ 15 రైతుల రిజిస్ట్రేషన్లు చేయించి టార్గెట్ వారంలోగా పూర్తి చేయించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా చెప్పారు. అందరూ ఆర్ఎస్కే ఇన్చార్జీలు ఎల్లినో ఎఫెక్ట్ గురించి అవగాహన కార్యక్రమాలు కల్పించి వారి ద్వారా రైతులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని మండలాల్లోని ఆర్ఎస్కే ఇన్చార్జిలకు వ్యవసాయ అధికారులకు సహాయ వ్యవసాయ సంచాలకులకు గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ మీట్ లో అందరూ ఆర్ఎస్కే ఇన్చార్జీలు ప్రతిరోజు ప్రతి ఆర్ఎస్కే ఇంచార్జ్ 15 మంది రైతుల స్మార్ట్ మొబైల్ ఫోన్లో ఫార్మేట్ అడ్వైజర్ యాప్ రిజిస్ట్రేషన్ చేయించాలని,వారం రోజుల్లోగా టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావం వ్యవసాయ రంగంపై ఖరీఫ్– 2026 సీజన్ కు తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ నిపుణు హెచ్చరిస్తున్నందున ఈ విషయాన్ని ఖచ్చితంగా అందరూ రైతులకు తెలియజేయాలన్నారు. ఎరువులు యాజమాన్యం లో భాగంగా యూరియా డిఏపీలు అవసరమైన మోతాదుల్లో అన్ని సొసైటీలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఇంకా పచ్చి రొట్ట విత్తనాలు వ్యవసాయ యాంత్రీకరణ వినియోగం గురించి తెలియజేశారు.

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం మురళి నాయుడు

శ్రీకాళహస్తి,మే 12,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి ఎస్.వి ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ ప్రాంగణం క్రికెట్ సందడితో కళకళలాడింది. యువతను క్రీడల వైపు ఆకర్షిస్తూ, ప్రతిభావంతులైన ఆటగాళ్లకు వేదిక కల్పించే ఉద్దేశంతో ప్రముఖ క్రికెట్ అభిమాని మురళి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జేబీఎస్ 14 ఓవర్ల క్రికెట్ టోర్నమెంట్ "ఘనంగా ప్రారంభమైంది.శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు తిరుపతి, నాయుడుపేట, ప్రాంతాల నుండి కూడా పలువురు జట్లు పాల్గొనడం విశేషం. యువ క్రికెటర్ల ఉత్సాహం, ప్రేక్షకుల కేరింతల మధ్య ప్రారంభమైన ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని మురళి నాయుడు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ప్రారంభ కార్యక్రమంలో స్థానిక క్రీడాభిమానులు, యువకులు, నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొని టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి

**– సమాధాన్ సమారోహ్ ను ఉపయోగించుకోవాలన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



సమాధాన్ సమారోహ్ కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టులో పెండింగు లో ఉన్న రాజీ కి అర్హమైన కేసులను 'సమాధాన్ సమారోహ్' కార్యక్రమం ద్వారా ఆగష్టు, 21,22,23 తేదీలలో జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన కేసులు పరస్పర అవగాహనతో పరిష్కరించు కోవాలని సూచించారు. న్యాయవాదులు, కక్షిదారులు సమాధాన్ సమారోహ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక లోకాదాలత్ నందు కేసులు పరిష్కారం నిమిత్తం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సమన్వయకర్తగా వ్యవహరిస్తారని, అలాగే కేసులు పరిష్కారంలో సందేహాలు ఉన్న 15100 ద్వారా సంప్రదించాలని శ్రీదేవి సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఏ పి ఈ ఏ పి సెట్ - 2026

గాయత్రి వార్తలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఏపి ఈఎపిసెట్-2026 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష మొదటి రోజు మే 12వ తేదీ మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్ లో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఏపి ఈఎపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె.ప్రసాద్ యూనివర్శిటీ అధికారులు, ఎపి ఈఎపిసెట్ కన్వీనర్ ప్రొ.ఎస్. మోహన్ రావు, కో-కన్వీనర్లు, మెంబర్లతో కలిసి సెట్ కోడ్ ను విడుదల చేసి పరీక్ష నిర్వహణా తీరుసు పరిశీలించారు.మొదటి రోజు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రారంభమైన ఏపి ఈఏపి సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్. కె ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మొదటి రోజు మంగళవారం ఉదయం 28,529 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26,678 మంది పరీక్షకు హాజరయ్యారని, 1851 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.ఎస్.మోహన్ రావు తెలిపారు. మొత్తం 93. 51శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 29,835 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 27,931 మంది పరీక్షకు హాజరయ్యారని, 1901మంది గైర్హాజరు కాగా మొత్తం 93. 62శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 58,364మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 54,612 మంది పరీక్షకు హాజరయ్యారని, 3752మంది గైర్హాజరు కాగా 93.57శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మొదటి రోజు మంగళవారం ఉదయం 468మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 452 మంది పరీక్షకు హాజరయ్యారని, 16మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.ఎస్.మోహన్ రావు



తెలిపారు. మొత్తం 96. 58శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 469 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 440మంది పరీక్షకు హాజరయ్యారని, 29మంది గైర్హాజరు కాగా మొత్తం 98. 81 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 937మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 892మంది పరీక్షకు హాజరయ్యారని, 15 మంది గైర్హాజరు కాగా 95.19శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.ఎన్.మోహన్ రావు తెలిపారు.

## కొంతంగిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు పూరిల్లు దగ్ధం

**– లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి**
**– ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో బాధితులకు సాయం అందించిన వెన్నా శివ**

గాయత్రి వార్తలు

కాకినాడ జిల్లా శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఎస్సీ పేటలో కుంచే వీర్రాజు,కుంచే ఆనందరావు,కుంచే శ్రీను,గుడ్ల వాసు కుటుంబాలు నివసిస్తున్న రెండు పూరిళ్లలో మంగళవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.స్థానికులు,కుటుంబ సభ్యులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు వేగంగా వ్యాపించి రెండు ఇళ్లను పూర్తిగా దగ్ధం



చేశాయి.ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల నగదు,బంగారు ఆభరణాలు,గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెంటనే స్పందించి,టీడీపీ సీనియర్ నేత,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ వెన్నా శివతో పాటు మండల టీడీపీ అధ్యక్షులు బద్ది రామారావును ఘటనాస్థలికి పంపించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు బియ్యం,నూతన దుస్తులు,కూరగాయలు,నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని,ఎమ్మెల్యే సత్యప్రభ నూతన గృహాల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,అంజాల రామకృష్ణ,బద్ది వెంకటరమణ,సర్పం అన్నపూర్ణ,సర్పం గోవిందు,సర్పం జయబాబు,నడిగట్ల ఏడుకొండలు,బద్ది లోవరాజు,రామకృష్ణ,పులుగు సత్తిబాబు,బర్ల ఎతిమాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం.

**– మన నర్సులు మన భవిష్యత్తు.**

గాయత్రి వార్తలు

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా "మన నర్సులు -- మన భవిష్యత్తు -- సాధికారత పొందిన నర్సులు ప్రాణాలను కాపాడతారు" అనే ఐక్యరాజ్యసమితి నినాదంతో వైద్య ఆరోగ్యశాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,కె.ఎస్.ఎమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కనిగిరి పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాల నందు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి వారు వైద్య రంగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు.రోగుల సేవలో నర్సులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ ఆరోగ్య వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తున్నారని వక్తలు పేర్కొన్నారు.కె.ఎస్.ఎమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్,మాజీ కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నర్సుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.కరోనా మహమ్మారిని నివారించడానికి నర్సుల సేవలు వెలకట్టలేనివని, అహర్నిషలు కృషి చేస్తూ కరోనా రోగులకు సేవ చేస్తున్నారని అన్నారు.కమ్యూనిటీ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బయ్య మాట్లాడుతూ నర్సులు వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, రోగులకు ధైర్యం నింపుతూ సేవలందిస్తున్నారని తెలిపారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో నర్సుల సేవలు



మరువలేనివని, ప్రజారోగ్య పరిరక్షణలో వారు ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు.వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యశాల వివిధ విభాగాల డాక్టర్లు,,కె.ఎస్.ఎమ్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతినిధి షేక్ సుహైల్ (బన్ను), వైద్య సిబ్బంది,నర్సులు,ఆశా కార్యకర్తలు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యర్రవరంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**– 192 అడుగుల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

గాయత్రి వార్తలు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వెలసిన 192 అడుగుల ప్రసిద్ధి గాంచిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతి మంగళవారం రావడంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ



ప్రసన్నాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలువురు ప్రముఖులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రుద్రాభిషేకం, తమలపాకుల పూజ,పుష్పాభిషేకం,అఖండ హారతి వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని పేర్కొన్నారు.ప్రజలందరూ స్వామివారి దర్శనం చేసుకుని వారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ తోట హరి,ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కృష్ణ,కమిటీ సభ్యులు కేళంగి సత్యనారాయణ,ఎంవిఆర్ కృష్ణ,బస్వా రామాంజీ,రామిశెట్టి రమేష్,మద్రోతు రాంబాబు,తోట వినయ్,నీరుకొండ నాని,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం నర్సులు వైద్య అధికారులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీకళ

గాయత్రి వార్తలు

రోగి గుండెల్లో ధైర్యాన్ని నింపి బ్రతుకుపై ఆశలు చిగురింప చేసే ఆశా కిరణాలు నర్సులు అని, అలుపెరగని సేవకు నిలువెత్తు సాక్ష్యం, సేవకు ప్రతిరూపం నర్సులు అని వైద్య అధికారులు రవి కుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీకళ లు అన్నారు. మే 12, మంగళవారం అంతర్జాతీయ నర్సులు దినోత్సవం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి నీ వైద్య అధికారులు బొకే తో , జ్ఞాపికతో సత్కరించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి వైద్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సులు దినోత్సవాన్ని నిర్వహిస్తారని వారి పేర్కొన్నారు ఆసుపత్రుల్లో రోగులకు చికిత అందించే ప్రక్రియలో వైద్యులతో పాటు నర్సులు కూడా సమాన బాధ్యతలు నిర్వర్తిస్తుంటారని వారు అన్నారు ఈ దినోత్సవాన్ని ఆధునిక నర్సింగ్





వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారని తెలిపారు యుద్ధ సమయంలో గాయపడిన సైనికులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ రంగానికి కొత్త గుర్తింపును తెచ్చాయని వారు పేర్కొన్నారు రాత్రి వేళల్లో చేతిలో దీపం పట్టుకొని రోగులను పరామర్శించిన ఆమెను "లేడీ విత్ ది ల్యాంప్" అని పిలిచేవారు అని అన్నారు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తూ కోట్లాదిమంది ప్రాణాలను కాపాడుతున్న నర్సులను ప్రతి ఒక్కరు గౌరవించాలని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో నర్సులు అందించిన సేవలను ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు అని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడంలో కూడా నర్సులు పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు రాత్రిపూట విధులు, అత్యవసర పరిస్థితులు, నిరంతర ఒత్తిడి మధ్య కూడా రోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నర్సులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి ఫార్మసిస్ట్ ఫాతిమా డిపిఎంఓ మహేశ్వర రావు, హెల్త్ సూపర్వైజర్ శివుడు తదితరులు పాల్గొన్నారు

# అడ్మిషన్ల పెంపు పై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలి -పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి,

గాయత్రి వార్తలు

చిలకలూరిపేట పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పోలిరెడ్డి పాలెం నందు నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థిని విద్యార్థులతో వారికి అడ్మిషన్ కార్డులు అందజేసారు. పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజేరామారావు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం అడ్మిషన్లు 10 శాతం పెరగాలని ఆ విధంగా ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో నవరెండ్ రోళ్ళు డ్రాపోర్ట్స్ ఉండకూడదని దీనికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు పదోతరగతి ఉత్తీర్ణత శాతం పెంపుకై 100 రోజుల ప్రణాళిక ఉపయోగకరంగా ఉందని, 10వ తరగతి తప్పిన విద్యార్థులకు రెమిడీయల్ టీచింగ్ ద్వారా ఈ నెలలో జరిగే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వారిని ఇంటర్మీడియట్ జాయినింగ్ టైం కి సిద్ధం చేయాలని తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి తిన్నశాతం పెంపుకు విద్యార్థుల నమోదు పెంపుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు మండల కార్యాలయాలకు చేరుకోగానే పాఠశాలల పున ప్రారంభం నాటికి విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎస్కే సుభాని చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి బి



సత్యనారాయణ సింగ్. ఆర్య ఎస్ హై స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ ఊసా సుబ్బారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె హైమావతి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి శైలజ పోటు శ్రీనివాసరావు జి ఆదిలక్ష్మి కె అరుణ సిహెచ్ నవ్యశ్రీ అంగన్వాడి టీచర్లు రోజుమేరి,రాజ్యలక్ష్మి శ్రీదేవి,శ్రీలక్ష్మి పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కిషోరి వికాసం వేసవి శిక్షణలో బాలల రక్షణ, నా అవసరాలు"పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన- సిడిపిఓ పూర్ణిమ

గాయత్రి వార్తలు

కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, కిర్లంపూడి మండలం వీరవరం రామాలయం వద్ద, గోనేడ గ్రామ సచివాలయం వద్ద కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ, "కిషోరి వికాసం కార్యక్రమంలో చాలా ముఖ్యమైన అంశం 'బాలల రక్షణ మరియు నా అవసరాలు' అని అన్నారు. ప్రతి బాలికను శరీరపరంగా, మనసుపరంగా, భావోద్వేగపరంగా రక్షించడం మన బాధ్యత. ఎక్కడైనా భయం, హింస, అన్యాయం ఎదురైతే అది తప్పు అని తెలుసుకోవడం కూడా రక్షణలో భాగమే. ప్రతి బాలికకు భయం లేకుండా చదువుకోవడానికి, ఎదగడానికి సురక్షితమైన జీవితం హక్కు. మన భవిష్యత్తు బలంగా ఉండాలంటే మనం





సురక్షితంగా ఉండాలి. ప్రతి బాలికకు ముఖ్యమైన అవసరాలు ఉన్నాయి: 1. ఆరోగ్యం మంచి ఆహారం, శుభ్రత పాటించడం 2. చదువు నాణ్యమైన విద్య అందుకోవడం 3. భద్రత హింస లేకుండా జీవించడం 4. ప్రేమ మరియు గౌరవం 5. స్వేచ్ఛ మన అభిప్రాయం చెప్పే హక్కు మన శరీరంపై మనకే హక్కు ఉందని తెలుసుకోవాలి. 'వద్దు' అని చెప్పడం నేర్చుకోవాలి. అనుమానం వచ్చినప్పుడు పెద్దవారికి చెప్పాలి. మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి తెలుసుకోవాలి. బాలల రక్షణ అంటే మన భవిష్యత్తును రక్షించడమే. మన అవసరాలు తీర్చినప్పుడే మనం ధైర్యంగా ఎదగలం" అని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు బాలికలలో ఆత్మవిశ్వాసం పెంచి, సురక్షితమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయి. సురక్షితమైన బాలిక శక్తివంతమైన సమాజంఅనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపూడి పిహెచ్సి డాక్టర్ పూజ, ఆశా సూపర్వైజర్ అమ్మాజీ, గ్రామాభివృద్ధి అధికారి, అనుబంధ నర్సు మంత్రసాని, గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షకురాలు బుసమ్మ, కరీమునిషా అంగన్వాడీ కార్యకర్త , కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# ఎడ్లపాడు తహశీల్దార్ విజయశ్రీ బదిలీ,

గాయత్రి వార్తలు

ఎడ్లపాడు: మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జెట్టి విజయశ్రీ బదిలీ అయ్యారు. పని సర్దుబాటులో భాగంగా ఆమెను ఈపూరు మండలానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో, ఎడ్లపాడు తహశీల్దార్‌గా ప్రస్తుతం అదే కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ అనురాధకు ఎఫ్.ఎ.సి బాధ్యతలు అప్పగించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆదేశాలు అందినట్లు రెవెన్యూ వర్గాలు వెల్లడించాయి.



# అరగొండ అపోలో హాస్పటల్లో 50 శాతం తక్కువ ఖర్చుతో టోటల్ బాడీ హెల్త్ చెకప్

Apollo HOSPITALS

గాయత్రి వార్తలు

తవణంపల్లి మండలం అరగొండ అపోలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ బాలరాజ్ వెల్లడించిన అరగొండ అపోలో హాస్పిటల్‌లో ప్రస్తుతం ప్రత్యేక ఆరోగ్య సేవల భాగంగా "అపోలో టోటల్ బాడీ హెల్త్ చెకప్" కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సాధారణంగా రూ. 5,000కు పైగా విలువ కలిగిన ఈ హెల్త్ చెకప్‌ను ప్రత్యేక ఆఫర్‌గా కేవలం రూ2,500కేఅందిస్తున్నామని తెలిపారు. దాదాపు 50 శాతం డిస్కౌంట్‌తో అందిస్తున్న ఈ ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్ బంగారుపాళ్యం, తవణంపల్లి, ఐరాల మండలాల ప్రజలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఆయా మండలాల ప్రజలు తమ ఆరోగ్యాన్ని ముందస్తుగా పరీక్షించుకొని మెరుగైన వైద్యసేవలనుపొందేందుకు ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ ప్రత్యేక ఆఫర్ కేవలం ఒక నెలపాటు మాత్రమే అందుబాటులోఉంటుందని, కావున ప్రజలు నమోదు చేసుకోవాలని బాలరాజ్ ( General Manager) తెలియజేశారు. For appointment please cal.9885415915

# ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల సేవలు అమోఘం



గాయత్రి వార్తలు

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ ఎన్టీఆర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పీహెచ్సీ లో పేదప్రజలకు ఎనలేని సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న నర్సులకు పీఎంపీ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ సేవలకు మున్సిపల్ సిబ్బందికి సేవా పురస్కారాలు

**– శ్రీకాళహస్తి 7వ స్థానంలో నిలవడం గర్వకారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, మే 12, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అంకితభావంతో పనిచేసి ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే బొజ్జల



వెంకట సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో 'సేవా పురస్కారాలు' అందజేసి పట్టువస్త్రాలతో సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో శ్రీకాళహస్తి 7వ స్థానంలో నిలవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. పట్టణ పరిశుభ్రత నుంచి పన్నుల వసూళ్ల వరకు ప్రతి విభాగంలోనూ మున్సిపల్ కార్మికులు, సిబ్బంది కష్టపడి పనిచేయడం వల్లే ఈ స్థాయి సాధ్యమైందన్నారు. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో మున్సిపల్ సిబ్బంది పాత్ర కీలకమని, ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తగిన గౌరవం కల్పిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు కోల ఆనంద్, చెంచయ్య నాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, కాసరం రమేష్ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.